క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్



మొక్క అందజేస్తున్న చైర్మన్, కమిషనర్

భువనగిరిటౌన్ : యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన హనుమంతురావును సోమవారం మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ పి.రామాంజులరెడ్డిలు కలిశారు. సందర్భంగా ఆయనకు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సీఎం నిర్ణయంపై హర్షం



గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న గాంధీ గ్లోబల్ సభ్యులు

వలిగొండ : హైదరాబాద్ లో మహాత్మా గాంధీ అతి పెద్ద కాంస్య విగ్రహం ఏర్పాటు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడంపై గాంధీ గ్లోబల్ జ్ఞాన ప్రతిష్ఠ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్ల వెంకటేశం హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని గాంధీ గ్లోబల్ జ్ఞాన్ ప్రతిష్ఠ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ మండల కార్యదర్శి కాసుల వెంకన్న, పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, బెలిద నాగేశ్వర్, పబ్బు ఉపేందర్ బోస్, కొడూరి భాస్కర్, ఈతాప రాములు, సాయిని యాదగిరి, గంజి నారాయణ, పలువురు గాంధీ గ్లోబల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కమిటీ ఎన్నిక

భువనగిరి : పట్టణ కేంద్రంలో జై భీమ్ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడు కర్తాల శ్రీనివాస్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా వెలువర్తి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా కోమ్ము జగదీష్‌బాబు, సభ్యులుగా జలీల్, గుండు నర్సింగ్‌రావు, నరేష్, యాట మధు, పోకల దశరథ, సాదిక్,మజీద్, పాశం రాజు, జాహంగీర్, నాగరాజు, వినయ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బండారు సుమన్, నవీన్,నరేష్, నగేష్, ఉప్పలయ్య, రాములు, అనిల్, యాదగిరి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం వార్డు కమిటీ..

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 13వ వార్డు సీపీఎం సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా తొర్పునూరి మల్లేశం, సహాయకార్యదర్శిగా సత్తయ్య, సభ్యులుగా జటంగి కృష్ణ, జాజుల భిక్షపతి, సురుకంటి నర్సిరెడ్డి, ఏనుగుల యాదయ్య, గంజి రామచంద్రం, నల్ల రమేష్, దొడ్ల అండాలు, తదితరులు ఎన్నికయ్యారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ.పాష, పట్టణ కార్యదర్శి బండారు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



భువనగిరి : ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న కరస్పాండెంట్

భువనగిరి : ఇటీవల ట్రస్మా జిల్లా కమిటీ ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పట్టణంలోని సాధన హైస్కూల్లో జీవశాస్త్రం ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న సోల్లేటి భవాని అందుకున్నారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భవానీతో పాటు అవార్డులందుకున్న స్వప్న, రవిలను పాఠశాల కరస్పాండెంట్, ట్రస్మా రాష్ట్ర నాయకులు జిట్టా ధనాప్‌రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జిట్ట సంగీత, ఉపాధ్యాయులు సిద్దిక్, సల్మా, పుష్ప, స్వరాజ్యం, లలిత పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్ల ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు గనగాని సత్తయ్య, జోర్క మల్లేషం, బొడిగె భిక్షంను మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ పాల్గొని మాట్లాడారు. ఉద్యోగులకు బదిలీలు సహజమన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్, కట్టా రమేష్, ఉపాధ్యాయులు మౌనిక, ఆనంద్ పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సన్మానం పొందిన ఉపాధ్యాయులు

నిర్మించారు.. నిర్లక్ష్యంగా వదిలేశారు

- గ్రామాల్లో నిరుపయోగంగా మారిన సెగ్రిగేషన్ షెడ్లు
- కానరాని సేంద్రియ ఎరువుల తయారీ
- నీరుగారుతున్న లక్ష్యం
- పట్టించుకోని అధికారులు



కోటమర్తిలో నిరుపయోగంగా ఉన్న సెగ్రిగేషన్ షెడ్డు

అడ్డగూడూరు : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు సేంద్రియ ఎరువు తయారీ ద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూర్చాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం హయాంలో పల్లెప్రగతిలో భాగంగా లక్షలు వెచ్చించి సెగ్రిగేషన్ షెడ్లను నిర్మించారు. అయితే వీటి నిర్వహణను గాలికి వదిలేయడంతో అవి నిరుపయోగంగా మారాయి. మండలంలో మొత్తం 17 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రతి గ్రామంలో రూ.2.50లక్షలు వెచ్చించి సెగ్రిగేషన్ షెడ్లను నిర్మించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతీ ఇంటి నుంచి ట్రాక్టర్ల ద్వారా సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులకు తరలించి తడి, పొడి చెత్తలను వేరు చేయాల్సి ఉండగా ఆచరణలో అమలు కావడంలేదు. సర్పంచ్‌ల పదవి కాలం పూర్తి కావడం, ప్రత్యేకాధికారుల పాలనలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో లక్ష్యం నీరుగారిపోతుంది. ప్రస్తుతం ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుల్లో లేదా రోడ్ల పక్కన పడేస్తున్నారు. కొన్నిచోట్ల ఎరువు తయారీని అదనపు భారంగా భావించి చెత్తను డంపింగ్ యార్డులోనే కాల్చేస్తున్నారు. రబ్బర్, ప్లాసిక్ వ్యర్థాలను కాల్చడంతో విష వాయువులు గాలిలో కలిసి పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్న షెడ్లు..

గ్రామాల్లో సేకరించిన చెత్తతో సంపద సృష్టిపై పట్టింపు కరువైంది. పంచాయతీ సిబ్బంది తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్‌యార్డుకు తరలించాలి. అక్కడ నిర్మించిన షెడ్లలో వర్మీ కంపోస్టు తయారుచేయాలి. ఆ ఎరువును విక్రయించగా వచ్చిన సొమ్మును గ్రామపంచాయితీ అభివృద్ధికి వినియోగించాలి. కానీ ఆచరణలో మాత్రం అమలుకావడం లేదు. సెగ్రిగేషన్ షెడ్లను నిర్మించినప్పటి నుంచి ఇప్పటికి వరకు గ్రామ పంచాయతీలకు ఒక్క రూపాయి ఆదాయం రాలేదంటే పరిస్థితిని ఇట్టే అర్థం చేసుకోవచ్చు. కనీసం ప్రజలకు తడి, పొడి చెత్తపై కూడా అధికారులు అవగాహన కల్పించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మండలంలో నిర్మించిన కంపోస్టు షెడ్లు ప్రస్తుతం నిరుపయోగంగా ఉండడంతో వీటి నిర్మాణాలకు వెచ్చించిన నిధులు సైతం వృథా కాగా నిర్మించిన షెడ్లు పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి. లక్షల రూపాయలతో నిర్మించిన షెడ్లను ఉపయోగంలోకి తీసుకురావడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. అధికారులు కంపోస్టు షెడ్లను ఉపయోగంలోకి తీసుకు వచ్చి సేంద్రియ ఎరువులు తయారు చేసి పంచాయతీలకు ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

ఆదాయం వచ్చే మార్గాలు ఇవే..

గ్రామాల్లో సేకరించిన చెత్తలో వచ్చే ప్లాస్టిక్ బాటిళ్లు, ఖాళీసీసాలు ,కాగితాలను వేరు చేసి విక్రయించడంతో వచ్చే ఆదాయాన్ని గ్రామా పంచాయితీల ఖాతాకు జమచేయవచ్చు. ఆహారం పదార్థాలు కూరగాయలు తదితర వ్యర్థ పదార్థాలతో కంపోస్టు ఎరువులను తయారు చేసి పర్యావరణ పరిరక్షణలో భాగంగా నాటిన మొక్కలు నర్సరీల్లో ఎరువుగా ఉపయోగించకోవచ్చు. మిగిలిన ఎరువులను రైతులకు విక్రయించి ఆదాయం సమకూర్చుకోవచ్చు.

వినియోగంలోకి తీసుకురావాలి



పర్యావరణ కాలుష్యం నుంచి రక్షించేందుకు డంపిగ్ యార్డులు,సెగ్రిగేషన్ షెడ్డులను వినియోగంలోకి తేవాలి. గ్రామాల్లో సేకరించిన చెత్తను బహిరంగ ప్రదేశాల్లో కాకుండా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ప్రదేశంలోనే డంప్ చేయాలి. అంతే కాకుండా చెత్త నుంచి సంపదను సృష్టించే విధంగా సిబ్బందికి శిక్షణ ఇస్తే గ్రామ పంచాయతీకి కొంత అదాయం సమకూరే అవకాశం ఉంది.

– లక్ష్మణ్, గట్టుసింగారం

అవగాహన కల్పిస్తాం



మండలంలోని 17గ్రామాల్లో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్లను వినియోగంలోకి తీసుకొస్తాం. గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. త్వరలో గ్రామ సిబ్బందికి సేంద్రియ ఎరువు తయారీపై అవగాహన కల్పిస్తాం. గ్రామాల్లో సేకరించిన చెత్తను సేంద్రియ ఎరువుగా తయారు చేయించి వాటిని విక్రయించి పంచాయతీలకు ఆదాయం వచ్చేలా చర్య తీసుకుంటాం.

– శంకరయ్య, ఎంపీడీఓ, అడ్డగూడూరు

ప్రభుత్వ వైఫల్యంతో రైతులకు ఇబ్బందులు



కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ వైఫల్యం కారణంగా రైతులకు ఇబ్బందులు తప్పడం లేదని బీజేపీ కిసాన్‌మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పట్టణకేంద్రంలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద మంగళవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకొచ్చి నెల రోజులవుతున్న ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్యే సొంత మండలంలో ఇప్పటి వరకు ధాన్యం కాంటాలు చేయడంలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి, బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, పట్టణ అధ్యక్షుడు డబ్బీకార్ సాహేశ్, నాయకులు గంజి బస్వలింగం, తండ రమేశ్, చెరుకు వెంకటేశం, భూపాల్‌రెడ్డి, గొలనుకొండ ప్రభాకర్, బడుగు శ్రీకాంత్, వంగూరి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య

ఆలేరురూరల్ : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వం డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదనపు ఫీజులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణ రావడంతో కళాశాలను సందర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాధవివెంకటేష్, ప్రిన్సిపల్ రాజారామ్, ఆధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

భువనగిరి రూరల్ : మండల పరిధిలోని రాయగిరిలో గల సహృదయ వృద్ధుల ఆశ్రమంలో ఉచిత స్వచ్ఛంద సేవా సంస్థ, బీఎస్‌సీహెచ్ బ్రిడ్జి స్కిల్ ఇండియా ఫౌండేషన్ సౌజన్యంతో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు పాశం అలివేలు, జనార్దన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉదిత ఒకేషనల్ కళాశాల డైరెక్టర్ చేగూరి రమణ వాసు, టి.శ్రీకాంత్ నాని, నర్సులు లక్ష్మి, హారిణి, ట్రైనర్ నవీన్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



వైద్యశిబిరంలో పాల్గొన్న వైద్యులు

విద్యారంగ సమస్యల పరిష్కారంలో విఫలం



మాట్లాడుతున్న బందారపు లింగస్వామి

చౌటుప్పల్ : విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందనిబీ జేపీ భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలో జరగబోయే నల్లగొండ-వరంగల్-ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల్లో తపస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయులంతా తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, బీజేపీ జిల్లా కార్యదర్శి అలె చిరంజీవి, పట్టణ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, ఉబ్బు బుచ్చయ్య, కట్ట కృష్ణ, కణతాల అశోక్‌రెడ్డి, తొర్పునూరి కృష్ణ, కొండూరు దుర్గయ్య, బత్తుల రాజశేఖర్ పలువురు ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి



మాట్లాడుతున్న పల్లె మధుకృష్ణ

చౌటుప్పల్ రూరల్: మండలవ్యాప్తంగా ఉన్న పరిశ్రమల్లో స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె మధుకృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని కుంట్లగూడెం గ్రామంలో డీవైఎఫ్ఐ గ్రామశాఖ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో సుమారు 80 రసాయన పరిశ్రమలు ఉన్న మండలంలోని యువతకు ఉపాధి,ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. పరిశ్రమల ఏర్పాటు సమయంలో స్థానికులకు పెద్దపీట వేస్తామని చెప్పిన పరిశ్రమ యాజమాన్యాలు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.గ్రామశాఖ అధ్యక్షుడిగా గంగాదేవి రాజు, ప్రధాన కార్యదర్శిగా జంగిలి సాయి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని వినతి



వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

గుండాల : ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం నాయబ్ తహసీల్దార్ నీలిమాకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్ట పోతున్నారన్నారు. రైతులు పండించిన సన్న ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్‌ను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు, ఎం.బాలయ్య, లక్ష్మయ్య, నర్సింహ, పరమేష్, మల్లేష్, యాదయ్య పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండలంలోని తుక్కాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం పలువురు సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి వేముల భిక్షం మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో వసతులు కల్పించక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లెల శ్రీశైలం, ఎర్కల స్వామి, మారుపాక కార్తీక్, యాట మహేష్, చెరుకు శ్యామల, చెరుకు శివ, భిక్షం పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల సంబరాలు



సంబరాలు జరుపుకుంటున్న బీఆర్‌ఎస్ నాయకులు

మోత్కూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పైన వేయాలనుకున్న రూ.18500 విద్యుత్ చార్జీల భారాన్ని ఆపిన సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్‌ఎస్ నాయకులు బాణ సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను, మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, జిల్లా నాయకులు మర్రి అనిల్‌కుమార్, మంచె గోవర్ధన్, దబ్బెటి శైలజ, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ సామ పద్మారెడ్డి, వార్డు అధ్యక్షులు అన్నందాస్ విద్యాసాగర్, తాటి లక్ష్మణ్, సూదగాని వెంకన్న, జిల్లా యువజన నాయకులు కూరెళ్ల పరమేష్, బొల్లేటి నరేష్, మొరిగాలశ్రీను, సోషల్ మీడియా కన్వీనర్ జిట్టా సాయికుమార్, నాయకులు అమరేందర్, కల్వల శోభన్‌బాబు, జంగ నరేష్, అన్నందాసు మత్స్యగిరి, చుక్క అశోక్, కూరెళ్ల రమేష్, బందెల శ్రీను, దాసరి నరేష్, బుర్ర వెంకన్న, రుద్రపెల్లి గణేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మల్లెపాక లక్ష్మణ్ కుమార్తె మధు శ్రీ మృతి చెందింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మధు శ్రీ మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనర్సింహా రెడ్డి, సోమనర్సయ్య, నాయకులు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, నాగార్జున్‌రెడ్డి, అవిశెట్టి స్వామి, అయాజ్, గడ్డం లక్ష్మణ్, నర్సయ్య, చిప్పలపల్లి రమేష్, కందుకూరి మురళీ, జంగ సైదులు, గడ్డం రమేష్, సామేల్, వెంకన్న, జిట్ట మల్లేష్, అఖిల్ పాల్గొన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ

మోత్కూరు :మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి.సత్యనారాయణ, వాణి, జె.సుబ్రహ్మణ్యంశర్మ, చేతరాశి అంజయ్య, సోషల్ వర్కర్ సూరోజు భాస్కరాచారి పాల్గొన్నారు.



నోట్‌బుక్స్ అందజేస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



యాదగిరిగుట్ట రూరల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్

యాదగిరిగుట్ట రూరల్: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్య రెడ్డి అన్నారు. మండలంలోని మల్లాపురం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని అమ్ముకుని మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ మంగ సత్యనారాయణ, శిఖ అరవింద్, గోపి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుగుంట్ల రేఖా భాబురావు అన్నారు. మండల కేంద్రంతో పాటు నాగినేనిపల్లి, మేడిపల్లి, హాజీపూర్, మైలారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని తేమ శాతం లేకుండా ఆరబెట్టి శుభ్రం చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దెశెట్టి చంద్రశేఖర్, శ్రీనునాయక్, పీఏసీఎస్ డైరెక్టర్లు కొండోజు అంజనేయులు, మోకు మధు సూదన్ రెడ్డి, ముదిగొండ శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నాయకులు రామిడి జంగారెడ్డి,భగవంత రెడ్డి, రాంపల్లి మహేష్ గౌడ్, గోవింద్ గౌడ్,రామిడి శ్రవణ్ ప్రసాద్ రెడ్డి, ఆగం రెడ్డి, ఈశ్వర్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేటలో ఎఫ్ఎస్‌సీఎస్ మోత్కూరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎఫ్ఎస్‌సీఎస్ మోత్కూరు కమిటి చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ దొడ్డు రకం ధాన్యానికి రూ. 2320లు, బి గ్రేడ్ దొడ్డు ధాన్యానికి రూ. 2300 మద్దతు ధర ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తాల్లపెల్లి స్వామి గౌడ్, సీఈఓ కొణతం వరలక్ష్మి, అసిస్టెంట్ రిజిష్టర్ రామనర్సయ్య, మానిటరింగ్ అధికారి శ్యామ్‌కుమార్, ఏఈఓ సౌమ్య, సెంటర్ ఇన్‌చార్జి పెండెం నరహరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం): ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు



బొమ్మలరామారం : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

మూసీ ప్రాంతాన్ని ప్రత్యేక జోన్‌గా గుర్తించాలి



మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

వలిగొండ : మూసీ పరివాహక ప్రాంతాన్ని ప్రత్యేక జోన్‌గా గుర్తించి నిధులు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన సీపీఎం 8వ మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూసీ జల కాలుష్యాన్ని అరికట్టేందుకు ఎన్ని ఎస్టీపీలు పెడతారో ప్రభుత్వం వెంటనే ప్రకటించాలన్నారు. ఈ ప్రాంత ప్రజలకు మూసీ జల కాలుష్యం నుంచి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. మూసీ విషయంలో ప్రభుత్వం వెంటనే అఖిలపక్షాన్ని పిలవాలని, మూసీని కలుషితం చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దెల రాజయ్య, కూర శ్రీనివాస్, కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ,మాటూరి బాలరాజు, స్వామి,గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, తుర్కపల్లి సురేందర్,చీర్క శ్రీశైలం రెడ్డి, మెరుగు వెంకటేశం, కలుకూరి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ శంకరయ్య

ఆలేరురూరల్ : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మొరిగాడి స్మారక క్రీడోత్సవాల్లో భాగంగా జిల్లా స్థాయి అండర్-14 బాల బాలికలకు కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి పూల యాటీఎప్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్, జోసఫ్, భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యంపై అవగాహన



బొమ్మలరామారం : మాట్లాడుతున్న ఆయుష్ డాక్టర్ క్రాంతి కుమార్

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ధన్వంతరి జయంతి, ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని మర్యాల, మైలారం గ్రామాల్లోని అంగన్ వాడీ కేంద్రాల్లో ఆయుర్వేద వైద్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయుర్వేదం కలిగే ఉపయోగాలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మండల వైద్యాధికారి సుమలత, డాక్టర్ హర్ష, ఆయుష్ డాక్టర్ క్రాంతి కుమార్,హెల్త్ సూపర్‌వైజర్ జనార్దన్, ఫార్మసిస్ట్ శంకర్, స్టాఫ్ నర్సులు సంగీత, ఇంద్రజ్యోతి, నూర్జహాన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, అంగన్‌వాడీ టీచర్ సుల్తానా పలువురు వైద్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు గురుకుల పాఠశాలలో..

ఆలేరురూరల్ : ఆలేరు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో మంగళవారం ధన్వంతరి జయంతి, ఆయుర్వేద డే సందర్భంగా ఆయుర్వేద వైద్యంపై అవగాహన సదస్సును నిర్వహించారు. విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్టులు చేసి 167 మందికి ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. అనంతరం యోగాసనాలు చేయించారు. యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కోఆర్డినేటర్ రమాదేవి, ప్రిన్సిపల్ వెంకటమ్మ, ఆయుర్వేద డాక్టర్లు, జయశ్రీ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

కాల్వ సర్వే పనుల పరిశీలన

భువనగిరి రూరల్ : మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో పెద్ద కాలువ పనులపై జరుగుతున్న సర్వే పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ రాబురావు మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్ది బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గడ్డమీది చంద్రకళ వీరస్వామి, సిరివేణికుంట మాజీ సర్పంచ్ పడాల అనిత వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కిడి బాలయ్య, గోదా మల్లేశ్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, కనుకుంట్ల కొండల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మందుల సామేల్‌ను విమర్శించడం తగదు

మోత్కూరు : బీఆర్ఎస్ నాయకులు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను విమర్శించడం తగదని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేశ్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ భజన ముసుగులోనే బతుకుతున్నారని విమర్శించారు. అభివృద్ధిని చూసి ఓర్వలే విమర్శలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంఘాల నాయకులపై దాడులు, హత్యా యత్నాలు, భూ కబ్జాలు, దొంగ నోట్ల దందాలు ప్రజలు ఇంకా మరిచి పోలేదన్నారు.

సిమెంట్ పరిశ్రమ భూములు వెనక్కి తీసుకోవాలి

రామన్నపేట : లాజిస్టిక్‌పార్కు, డ్రైపోర్టు పేరుతో రామన్నపేట, సిరిపురం, కొమ్మాయిగూడెం గ్రామాల్లో కొనుగోలు చేసి అంబుజా సిమెంట్ పరిశ్రమకు కేటాయించిన భూములను సదరు సంస్థవారు వెనక్కి తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రనాయకుడు కూనూరు శ్రీనివాస్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిమెంట్ పరిశ్రమకు కేటాయించిన భూములను వెనక్కి తీసుకోకపోతే రైతులతో సాగు చేయిస్తామని, ఇళ్లులేని దళిత బహుజన బీసీ వర్గాల వారికి ఇళ్లు నిర్మింప జేస్తామని హెచ్చరించారు.

ఇందిరమ్మ కమిటీల్లో అఖిలపక్ష నాయకులను నియమించాలి

మోత్కూరు : ఇందిరమ్మ ఇళ్ల కమిటీలలో అఖిలపక్ష నాయకులను నియమించాలని బీజేపీ మండల అధ్యక్షుడు ధీటి సందీప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద రూ.3లక్షలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ పార్టీకి సంబంధించిన నాయకులను మాత్రమే కమిటీలో చేర్చడం ఏకపక్ష నిర్ణయమన్నారు. ఇలాంటి నిర్ణయాలతో న్యాయం జరుగదన్నారు.

అవినీతి ఆరోపణలపై విచారణ

వలిగొండ : మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి అవినీతికి పాల్పడ్డారని ఆ గ్రామ మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు చౌటుప్పల్ డీఎల్‌పీఓ ప్రతాప్ నాయక్ మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. విచారణ నివేదికను కలెక్టర్ కు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కొత్త నర్సింహ, బోడ సుదర్శన్, కర్నెకంటి యాదయ్య, జక్కల మత్స్యగిరి, తోట నాగయ్య, చిలుముల నర్సిరెడ్డి, జక్కల నవీన్, జక్కల రాములు, జక్కల రోశయ్య, కొత్త ఈరయ్య పాల్గొన్నారు.